క్లుప్తంగా

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ఈనెల 14వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 7న స్వామివారి కల్యాణం, 09న రథోత్సవం, 11న చక్రస్నానం, 13న బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు స్వామి వారి ప్రత్యేక పూజలు, తొళ్లక్కం, స్వామి వారిని సపరివారసమేతంగా గుట్టపైకి వేంచేయుట కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సంతోష్‌శర్మ, ఆలయ చైర్మన్ ఆవుల సతీష్, వైస్‌చైర్మన్ మల్లయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు పకడ్బందీగా నిర్వహించాలి


ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

చివ్వెంల : గ్రామాల్లో ఉపాధిహామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ ఎల్.లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్యానాయక్ తండాలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. పనులు జరిగే చోట మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆమె వెంట సర్పంచ్ భానోతు బీకారి నాయక్, ఏపీఓ నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న క్లబ్ సభ్యులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఈనెల 5న నిర్వహించే గుడ్ పేరెంటింగ్ సదస్సును జయప్రదం చేయాలని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేస్తున్న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5న ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో పబ్లిక్ క్లబ్ సంయుక్త కార్యదర్శి దాసరి శ్రీనివాస్, సభ్యులు తాహెర్ భాష, కక్కిరేణి సత్యనారాయణ, కిరణ్ పాల్గొన్నారు.

హరితహారానికి తోడ్పాటునందించాలి


మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : వాటరింగ్ డేలో భాగంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీలో కలెక్టర్ వెంకట్రావ్ మొక్కలకు నీరు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం నిర్వహించే వాటరింగ్ డేలో జిల్లా అధి కారులు పాల్గొని హరితహారం కార్యక్రమానికి తమ తోడ్పాటు అందించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

చివ్వెంల : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పంచాయతీరాజ్ అధికారి టి.గోపి అన్నారు. శుక్రవారం గ్రీన్ డే సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, సేవాలాల్‌తండా, లక్ష్మణ్‌నాయక్ తండా, పులితండ గ్రామాల్లో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు నీరు పోశారు. గ్రామాల్లో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జూలకంటి సుధాకర్‌రెడ్డి, కలకొండ కరుణ శ్యాసంన్, ధరావత్ సుజాత, గుగులోతు కవిత, ధరావత్ వీరన్న, కార్యదర్శులు రజినీరెడ్డి, ఎండీ, రషీద్, బోల్లం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'పై అవగాహన

అర్వపల్లి : మండలంలోని కొమ్మాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం, వివిధ ప్రభుత్వ పథకాలపై సారథి కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆట-పాట ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, ఉపేందర్, లక్ష్మణ్, పల్లెల రాము, మంజుల, నాగలక్ష్మి, శిరీష, వైద్యాధికారి డాక్టర్ మణిరత్నం, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, అష్టమాలజిస్ట్ ఏ.వేణు, ఏఎన్ఎంలు ఉన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

తిరుమలగిరి (తుంగతుర్తి) : పట్టణంలో సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 5వ వార్డులో జరుగుతున్న సీసీరోడ్డు పనులను పరిశీలించారు. ఆమె వెంట డీఈఈ రమాదేవి, ఏఈఈ నరేందర్, కాంట్రాక్టర్ వెంకటేష్, లక్ష్మ ణ్, పరశురామ్, వీరయ్య తదితరులు ఉన్నారు.

పేదలపై భారం మోపుతున్న కేంద్రం


తుంగతుర్తి : ధర్నాలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక


తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తుంగతుర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదలపై ఆర్థిక భారాన్ని మోపుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేంధర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా చేపట్టిన వంటవార్పు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం నిత్యం గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను పెంచి నిరుపేద, సామాన్య ప్రజలపై పెనుభారాన్ని మోపుతుందన్నారు. ప్రధానిమోదీ పాలనలో పేదప్రజలు బతికే పరిస్థితిలేదన్నారు. పేదల కడుపుకొట్టి పెద్దలకు పంచడమే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెబుతారని అన్నారు. అనంతరం తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుంగాని రాములుగౌడ్, నల్లు రామంచ్రారెడ్డి, పులుసు యదగిరి, ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్, దీప్లా నాయక్, వెంకన్న, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : గ్యాస్ ధరలు పెంచి మహిళలకు కంటతడి పెట్టిస్తున్న నరేంద్రమోదీకి ప్రజలే గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ల క్రితం రూ.400 ఉన్న గ్యాస్ ధర బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1150కి చేరిందన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, చంద్రశేఖర్, బి.వెంకటేశ్వర్లు, కె.ఉప్పలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని తొండ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో ఎండీ.ఎక్బాల్, కె.అశోక్, శ్రీకాంత్, వెంకన్న, రాజు, చంద్రు, ఫయాజ్, యాకన్న పాల్గొన్నారు.

నాగారం : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు సంపెట కాశయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వంట గ్యాస్ ధరల పెంపుపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం నిత్యం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను పెంచుతూ నిరుపేద, సామాన్య ప్రజలపై పెనుభారాన్ని మోపుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బయ్యం లింగయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, ఎస్‌డీ బడే మియా, నాతి ఉప్పలయ్య, కాసం వీరయ్య, శేఖర్, ధనమ్మ, సోమక్క, సాగర్, మల్లయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : బీజేపీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల అధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వంట గ్యాస్‌పై రూ.50లు, వాణిజ్య సిలిండర్‌పై రూ.350లు పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల జనార్దన్, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ఎరోపాల్‌రెడ్డి, దాసరి రవి, లింగయ్య, వీరారెడ్డి, సాయిరెడ్డి, పరమేష్, సోమయ్య, విజయ్‌రెడ్డి, శివారెడ్డి, శ్రీను, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాగారం : కట్టెలపొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు



నూతనకల్ : ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు


తిరుమలగిరి : ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రీతి మృతికి కారకులను శిక్షించాలి


తుంగతుర్తి : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


దురాజ్‌పల్లి : కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు

తుంగతుర్తి : మెడికో విద్యార్థి ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం ఆమె మృతికి సంతాపంగా మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ర్యాగింగ్ భూతాన్ని పారదోలడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగయ్య, నరేష్, రమేష్, వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.


దురాజ్‌పల్లి (సూర్యాపేట) : మెడికో విద్యార్థి ప్రీతి మృతికి సంతాపంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర శకుంతల మాట్లాడుతూ.. డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన వారిని గుర్తించి ఉరితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు అయినాపురం శ్యామలగౌరీ, కౌన్సిలర్లు సలిగంటి సరిత, పలస మహాలక్ష్మి, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రమీల, పట్టణ మహిళా నాయకురాళ్లు శ్రీలక్ష్మి, శైలజ, లలిత, కల్పన, పద్మ, నాగరాణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి పతనం తప్పదు

భానుపురి (సూర్యాపేట) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ నాయకుడు బోడ సునీల్‌మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగ సంగ్రామ మహాపాదయాత్ర శుక్రవారం కోదాడ నుంచి సూర్యాపేటకు చేరుకున్న సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బోడ సునీల్‌మాదిగ, మామిడి కిరణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగి శ్రీశైలం మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న, కత్తుల సన్నీ, నరేష్, ఎర్ర వీరస్వామి, బోడ శ్రీరాములు, ములకలపల్లి రవి, దాసరి వెంకన్న, పుట్టల మల్లేష్, గార కనకయ్య, బొడ్డు విజయ్‌కుమార్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

సమస్యల సాధనకు ఐక్యంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

సూర్యాపేట : సమస్యల సాధనకు పెన్షనర్లు ఐక్యంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్ల భవన్‌లో సంఘం జిల్లా రెండో సమావేశం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో త్వరలో నిర్మించనున్న సంఘం భవనాల నిర్మాణాలకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నా రు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లు మధుసూదనరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వెంకయ్య, హమీద్‌ఖాన్, డి.శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు : డీఎస్పీ


మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

సూర్యాపేట రూరల్ : ప్రమాదాల బారిన పడి శ్వాస ఆడకుండా, గుండె ఆగినప్పుడు త్వరితగతిన స్పందించి క్షతగాత్రుడికి సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) చేయడంతో అతడి ప్రాణాలు కాపాడవచ్చని డీఎస్పీ నాగభూషణం అన్నారు. శుక్రవారం పట్టణంలో సూర్యాపేట రూరల్ పోలీసులు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు, పట్టణ యువతకు సీపీఆర్ విధానంపై ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ రకమైన ప్రమాదానికి గురై శ్వాస పీల్చుకోలేకుండా గుండె ఆగిపోయిన సందర్భంలో సీపీఆర్ చేయడం చాలా ముఖ్యమైన చర్య అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు సేఫ్టీ విభాగం డీఎస్పీ చంద్రబాబు, రూరల్ ఎస్ఐ సాయిరాం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సూర్యాపేట : మున్సిపల్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడు సయ్యద్ జలీల్‌పాషా అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ కాంట్రాక్టర్స్ యూనియన్ సమావేశంలో జలీల్ పాషాను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్లు జలీల్‌పాషాను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు హలీం, బత్తుల సురేష్, మోత్కూరి సందీప్, వెంకట్‌రాజు, బాబూజీరావు, రాజేష్‌నాయక్, ఆరీఫ్, సురేష్, మహేష్, నాగు, రవి, వీరయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో పాలకులు విఫలం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేయడంలో పాలకులు, మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పట్టణ 30వ వార్డు కౌన్సిలర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పల్స మహాలక్ష్మి మల్లూర్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మూడు రోజులుగా పట్టణంలో నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు పదోతరగతి విద్యార్థులకు అవగాహన

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలో 2022-23 విద్యా సంవత్సరానికి పదోతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శనివారం మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, కలెక్టర్ వెంకట్‌రావు, డైరెక్టర్ రాధారెడ్డి, జిల్లా విద్యాధికారి పాల్గొననున్నట్లు తెలిపారు.

నేడు పాఠశాల వార్షికోత్సవం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల 89వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ పాఠశాలను 1935లో నిజాం ప్రభుత్వ 7వ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలన కాలంలో బాలికల కోసం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పాఠశాలలో 131మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అనేక మంది ఉన్నత స్థాయికి ఎదిగారు. పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులందరినీ ఈ వార్షికోత్సవానికి హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. వార్షికోత్సవానికి పూర్వ విద్యార్థులంతా హాజరు కావాలని హెచ్ఎం సాటిక సుధాకర్ శుక్రవారం కోరారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం విరాళం

మద్దిరాల : మండలంలోని తూర్పుతండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మామిండ్లమడవ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మల్లు సంజీవరెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు శుక్రవారం స్థలం విరాళంగా అందజేశారు. దీంతో గ్రామ సర్పంచ్ భూక్య లక్ష్మీ వీరన్న తండా అభివృద్ధికి సహకరించిన మల్లు సంజీవరెడ్డి కుమారుడు మల్లు సుధీర్‌రెడ్డికి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మల్లు కపోత్తంరెడ్డికి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లు కళింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి, మల్లు ఉపేందర్‌రెడ్డి, సరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీందర్, గణేష్, శ్రీనివాస్, బిక్కు, బుల్లి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం గ్రామానికి చెందిన మదర్‌థెరిస్సా యువజన సంఘం సభ్యులు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.14వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కేసీఆర్


మాట్లాడుతున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

పెన్‌పహాడ్ : సీఎం కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వ్యవసాయానికి ప్రధాన ఆధారమైన విద్యుత్ మోటార్లకు రైతులు ఏర్పాటు చేసుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావడంతో పాటు ఎప్పుడో వచ్చి ఎప్పుడు పోతుందో తెలియని విద్యుత్‌తో పంటలు ఎండిపోనున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. పార్టీ అభివృద్ధి కోసం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, సందీప్‌రాథోడ్, అడ్డి కేశవులు, సైదులు గాంధీ, ప్రవీణ్‌రెడ్డి, జనార్దన్, శివనాయక్, విజయేందర్‌రెడ్డి, కోటయ్య, సునీల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్ వెంకటనారాయణగౌడ్

సూర్యాపేటటౌన్ : ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచేలా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని 3వ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో 3వ స్థాయి(వ్యవసాయం) సంఘం సమావేశం ఆయన అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతుకు రైతు బంధు సాయం అందేలా అధికారులు చూడాలన్నారు. అనంతరం జెడ్పీటీసీ మామిడి అనిత మాట్లాడుతూ.. దోసపాడు గ్రామంలో బీసీహాస్టల్‌లో సిబ్బంది విద్యార్థులకు వేర్వేరుగా ఆహారాన్ని ఏర్పాటు చేస్తున్నారని, వారికి సరైన పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించడం లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి


పాదయాత్రలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

ఆత్మకూరు (ఎస్) : మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు తగిన సమయంలో ప్రజలే బుద్ధిచెబుతారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహా పాదయాత్రలో భాగంగా 19వరోజు మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్, బొట్టితండా, పాట్టిసూర్యనాయక్ తండాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్లదీస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్ప టీఆర్ఎస్ హయాంలో జరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచిన మంత్రి జగదీశ్‌రెడ్డి ఏరోజైనా గ్రామాల్లోకి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకున్నాడా అన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, నామ ప్రవీణ్, పానుగంటి మల్లారెడ్డి, స్వామినాయుడు, అరవింద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గంగయ్య, నరేష్‌యాదవ్, సత్యం, లింగయ్య, గురువయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ చెల్లించాలి


ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

భానుపురి (సూర్యాపేట) : విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ పీఆర్సీని వెంటనే చెల్లించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయం ఎదుట సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఆర్సీతో పాటు కార్మికుల సమస్యలపై కొంతకాలంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నోటీసులు ఇచ్చినప్పటికీ యా జమాన్యం స్పందించడం లేదన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సీ పాలరాజ్, డీఈఈలు రాజశేఖర్, దాలి నాయుడు, సంఘం జిల్లా కోకన్వీనర్ దశరథరెడ్డి, వైస్‌చైర్మన్ ఎల్.శ్రీనివాస్, డివిజన్ చైర్మన్ అబ్దుల్‌రషీద్, యాదగిరినాయుడు, దయాకర్‌రెడ్డి, వెంకన్న, వెంకటనారాయణ, శ్రీనివాస్, రమేష్, నాగయ్య పాల్గొన్నారు.

స్థానిక దివ్యాంగులకే ఆయా ఉద్యోగం ఇవ్వాలి

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని 39వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో దివ్యాంగుల కోటాలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టును అదే వార్డులోని దివ్యాంగురాలికి కేటాయించాలని ఆ వార్డు ప్రజలు స్థానిక అంగన్‌వాడీ కేంద్రం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 39వ వార్డులోని కేంద్రానికి 48వ వార్డులో పనిచేస్తున్న ఆయా రావడాన్ని అడ్డుకొని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వికలాంగురాలైన మహిళ కోల వినోద మాట్లాడుతూ.. తాను తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నామని పస్తులతో జీవితం వెల్లదిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. తమ వార్డులోని దివ్యాంగుల కోటాలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టును తనకు ఇవ్వాలని మంత్రి జగదీశ్‌రెడ్డికి విన్నవించుకోగా ఆయన హామీ ఇచ్చారని, కానీ ప్రస్తుతం తమ వార్డు కేంద్రానికి మరో వార్డులో పనిచేస్తున్న మహిళ ఆయాగా రావడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఆందోళనలో టీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు గాజుల రాంబాయమ్మ, స్థానికులు దంతాల సందీప్, సత్యనారాయణ, లక్ష్మయ్య, జానకిరాములు, కోలా మంగ, కోటమ్మ, పద్మ, జానకి, రాధిక, జమిలి, రాములమ్మ, బాలాజీ, జానీ, భాష, రఫీ తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


తుంగతుర్తి : సంగెం పాఠశాలలో..


సూర్యాపేట రూరల్ : పిన్నాయిపాలెంలో..

తుంగతుర్తి : మండల పరిధిలోని సంగెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్రలు పోషించి పలువురిని అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మారగాని రాజీవ్, ఉపసర్పంచ్ జటంగి అనిత, హెచ్ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు సంధ్యారాణి, కల్పన, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, సుభద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, పూలన్, సూర్యానాయక్, లక్ష్మయ్య, తాడూరి శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, మంగమ్మ, శ్రీనివాస్, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం జెడ్పీ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, రాజకీయ నాయకులుగా విధులు నిర్వర్తించారు. అనంతరం ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు అనుములపురి శ్రీనయ్య, శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగరాజు, ఎస్‌కె జానీషరీఫ్, కృష్ణయ్య, హెచ్‌పీ ప్రిస్కిల్లా, అశోక్, షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని పిన్నాయిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాత్రలు పోషించారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, కిషన్, ప్రసాద్, ఆనంద్, భార్గవి, మాధురీభవానీ, విద్యార్థులు పాల్గొన్నారు.


అర్వపల్లి : కొమ్మాల పాఠశాలలో..


పెన్‌పహాడ్ : అనంతారం పాఠశాలలో..